మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రాములోరి ఆలయానికి దారేది..?

ఆలయం చుట్టూ అస్తవ్యస్తంగా మారిన దారులు
ఆలయం చుట్టూ మురుగునీరు
భక్తులకు ఇబ్బందిగా మారిన వైనం
పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు

గోపాలపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:నిత్యం పూలందుకునే రాములోరి ఆలయానికి దారి లేక భక్తులకు ఇబ్బందిగా మారిన వైనం వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయం వద్ద దారులు ఇలా దర్శనమిస్తున్నాయి...300 ఏళ్ల క్రితం గోపాలపేట సంస్థానానికి చెందిన రాణి రంగనాయకమ్మ రాణి రంగనాయకమ్మ ఆస్థానంలో రామాయణం తల పించే విధంగా ఏడంతస్తుల గాలిగోపురం తో పాటు.రాష్ట్రంలో ఎక్కడా లేని రథచక్ర మందిరం.పుష్కరిణి కళ్యాణ మండపం వంటి గదులను.ఎంతో అందంగా నిర్మించారు.రాముల వారి గర్భగుడి ఏర్పాటు చేసి మూల విరాట్ విగ్రహాలను అహోబిలం నుంచి తెప్పించి వేద పండితులచే ప్రతిష్టించారు.అంగరంగా వైభవంగా ఉత్సవాలు అందుకున్న రాముల వారి ఆలయం నేడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.ఎండోమెంట్ అధికారులు మాత్రం శ్రీరామనవమి జాతర లో వచ్చే మూల్యాలను తీసుకెళ్లారే తప్ప రామాలయా బాగోవులను మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఉత్తర ద్వారా దర్శనానికి సంక్రాంతి పర్వదినానికి ముఖ్యంగా రాముల వారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసేవారు.ప్రస్తుతం భక్తులు ప్రదర్శనలు చేయలేకపోతున్నారు.కారణం పాలకుల నిర్లక్ష్యమా లేక ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యమా తెలియాల్సి ఉంది.ఆలయం చుట్టూ ముళ్ళ చెట్లు మురుగునీరు పారుతుంది.ఆలయానికి వెళ్లాలంటే కంపు కొడుతుందని భక్తులు ఆరోపింస్తున్నారు.పేరుగాంచిన రాముల వారి ఆలయం ఇలా దీనస్థితిలో కి మారిందని భక్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు.ప్రజా పాలకుల స్పందించి ఆలయం చుట్టూ ముళ్ళ చెట్లను తొలగించి మురుగునీరు పారకుండా స్పందించి ఆలయం చుట్టూ ముళ్ళ చెట్లను తొలగించి మురుగునీరు పారకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.అంతేకాకుండా ప్రతి ఏటా ఒకసారి ఆలయం శుభ్రం చేస్తారే తప్ప నాటి నుంచి మరి ఎప్పుడు కూడా ఆలయం మరమ్మతులకు నోచుకోలేకపోతుందని అక్కడికి వచ్చిన భక్తులు వాపోతున్నారు.అలనాడు ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం పిచ్చుకలు పిట్టలు గూడ్లు పెట్టి చెత్తాచెదారంగా మారింది.దేవతామూర్తులు రాములవారి కళ్యాణం కట్టినట్లుగా ఆనాటి రంగనాయకమ్మ చిత్రాలను చిత్రీకరించింది.ఆ చిత్రాలు బూజు పట్టి శిథిలావస్థకు చేరుతుంది.ఎంతో విశిష్టత విలువైన చిత్రాలు మరో తరం వారికి చెప్పుకునేలా ఎండోమెంట్ అధికారులు జాగ్రత్తలు పాటించాలని భక్తులు కోరుతున్నారు.

300 ఏళ్ల క్రితం రామాయణం తలపించే విధంగా నిర్మించిన రాములవారి ఆలయం

శిథిలావస్థకు చేరిన కళ్యాణ మండపం

రేపు పియులో ఉద్యోగమేళా..

పిజి, బీఈడీ చేసిన వారు అర్హులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : శ్రీ చైతన్య సంస్థ తమ పాఠశాలల్లో బోధించేందుకు ఉపాధ్యాయ పోస్టుల కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఉంటుందని డా. ఎన్. చంద్రకిరణ్ ప్రిన్సిపాల్, డా. ఎన్ఎన్ అర్జున్‌కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేర్కొన్న పోస్టులకు అర్హత ఏదైనా పిజి (పూర్తి లేదా రెండవ సంవత్సరం చదువుతున్నది)లేదా బీఈడీ (పూర్తయింది). ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అంతటా పాఠశాలలకు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ మంగళవారం ఉదయం 10 గం.ల నుండి ఆడిటోరియం, అకాడమిక్ బ్లాక్, పాలమూరు విశ్వవిద్యాలయంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరు కావాలని సూచించారు. రెజ్యూమ్‌తో పాటు, రెండు పాస్‌పోర్ట్ ఫొటోగ్రాఫ్‌లను తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం డా. ఎన్ఎన్ అర్జున్‌కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ 9849445877ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పాలమూరు న్యాయయాత్ర..!

నారాయణపేట నియోజకవర్గంలో ప్రారంభం
వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి
రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యం

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : పాలమూరు న్యాయయాత్ర నాలుగో రోజులో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్, నారాయణపేట నియోజకవర్గం, ధన్వాడ గ్రామంలో చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయయాత్ర ప్రారంభించారు. ధన్వాడ గ్రామంలో పాదయాత్ర కొనసాగి నర్సిరెడ్డి చౌరస్తాలో నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సిరెడ్డి చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు అభినందనలు తెలియజేస్తూ రాబోయే ఎంపి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపునకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. గ్రామాలలో ప్రజాదరణ రోజు రోజుకు పెరగడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపడతామని, నారాయణపేట నియోజకవర్గంలో ముఖ్య పాత్ర వహిస్తామని నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించడంలో వారి కుమార్తె, వారి మనుమరాలు చిట్టెం పర్ణికారెడ్డికి ప్రజలందరి ఆశీర్వాదం ఇలాగే ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడుతూ ఉత్సాహంగా యువత

యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే. వంశీచందర్‌రెడ్డిలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, వంశీచందర్‌రెడ్డి

మహిళలు పాదయాత్రలో పాల్గొన్నారు. వారితో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి తదితరులు ఉన్నారు.

హమాలీలకు షెడ్డు ఏర్పాటు చేస్తాం..

ఇది ప్రజల ప్రభుత్వం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : ఇది ప్రజల ప్రభుత్వం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో టౌన్‌లోడింగ్ అండ్ అన్ లోడింగ్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హమాలీలంతా ధర్మంవైపు నిలబడినందుకు మీ అందరి సంక్షేమం కోసం పనిచేయడం తన కనీస ధర్మం అని ఆయన చెప్పారు. అన్ని విధాలా వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని హామీ చ్చారు. అంతేకాకుండా గడియారం చౌరస్తా వద్ద హమాలీ సంఘం సభ్యుల కోసం షెడ్ నిర్మాణం, బోరుబావి ఏర్పాటు కోసం ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేస్తామని అలాగే ఎండ వేడిమి నుండి ఉపశమనం చెందేలా కూలర్లు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని క్లిష్టమైన పరిస్థితుల్లో మనకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి ఆదాయం వనరులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య భీమా తప్పక తీసుకోవాలని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీ పిల్లలను మంచిగా చదివించాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, సి రాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, హమాలీ సంఘం సభ్యులు గోనెల నర్సింహులు, గోనెల ఆంజనేయులు, గోకరి నర్సింహులు, కంచనిపల్లి యాదయ్య, గోనెల గోవర్ధన్, గోనెల వెంకట్రాములు, గోనెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

సమావేశానికి హాజరైన హమాలీలు

కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్..

వీపనగండ్ల,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న బడ్జెట్ కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమేనని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు.ఆదివారం నాడు సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ 2024,25 కేంద్ర బడ్జెట్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు ఎలాంటి ప్రయోజనాం చేకూర్చలేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.మహబూబ్‌నగర్ మీదుగా నూతనంగా రైలు మార్గాలను క్రమబద్ధీకరించే అంశాలనే మర్చిపోయారని ఎన్నికలు వచ్చిన సందర్భంలో అవి గుర్తుకొస్తాయి తపనవ బడ్జెట్లో కేటాయింపులు చేసేటప్పుడు గుర్తుకు రావాలని ఆయన విమర్శించారు.అదేవిధంగా వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించి నప్పటికీ వాస్తవంగా కేటాయించింది. రూ.1,17,528.79కోట్లు మాత్రమే వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు,మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నది.

దేశం బాగుకు పేదలు,యువకులు,మహిళలు,రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు,రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారు.పియం కిసాన్ నిధి కింది 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6000 ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్ లో చెప్పారు.దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ జరుగుతున్నది.సన్న చిన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఫసల్‌బీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్‌బీమా కైలు వస్తున్నాయి.అవి కూడా జరిగిన నష్టంలోని 25 శాతానికి మించడం లేదు.ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు అర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్‌భీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటకు వచ్చాయి.దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ,వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారు.గతంలో ఉపసంహరించుకున్న 3నల్ల చట్టాలను మరోకోణంలో అమలు జరపడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది.తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్,మండల కార్యదర్శి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి కూడా సభ్యులు మహబూబ్ భాషా, మురళి,కొండల కమిటీ సభ్యులు బాల గౌడ్,సిహెచ్ వెంకటయ్య, ఆశన్న,ఈశ్వర్,వీ కృష్ణయ్య,నిరంజన్,కాజా హుస్సేన్,రవి ప్రసాద్, రాముడు,ముత్యాలు,నవీన్,వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల సిపిఎం కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎం.డి జబ్బార్

ధన్వంతరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేసిన మంత్రి జూపల్లి

అయిజ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ధ్వనంతరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆదివారం హైదరాబాదులోని సెక్రటేరియేట్‌లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆలయ కమిటీ వారితో కలిసి విడుదల చేశారు. ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ఈనెల 12నుండి 18వ తారికు వరకు వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే జాతీయ స్థాయి రైతు సంబరాలు, అంతరాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కార్యక్రమాలలో పాల్గొనుటకు మంత్రి సముకుత వ్యక్తం చేశారని ఆలయ కమిటీ వారు తెలిపారు. అంతకుముందు ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీచైర్మన్ బ్రహ్మోత్సవాల నిర్వాహకులు పులకుర్తి గౌతమ్‌రెడ్డి, రైతు సంబరాల కన్వీనర్ మందాడి చిదంబర్ రెడ్డి, రైతు సంబరాల వ్యాఖ్యత నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మోసపూరిత కేంద్ర బడ్జెట్..

పాలమూరు, రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ప్రస్తావన లేదు

జిల్లా బిజెపి నాయకులు స్పందించాలి

టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా ప్రజలను మోసం చేసే విధంగా ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో శ్రీరామ మందిరం నిర్మాణం గురించి ప్రస్తావించడం సరికాదన్నారు. రాంమందిరం ఒక ట్రస్టీ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని, దానిని ఆర్థిక మంత్రి ప్రసంగంలో రావడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో 13 శాతం ఆర్థికపరమైన అభివృద్ధి పెరిగితే 42 శాతానికి వ్యయానికి తగ్గిందన్నారు. పెరిగిన ఆదాయం కార్పొరేట్లకు వెళ్లిందని, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి, పాలమూరు, రంగా రెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రస్తావన లేదన్నారు. జిల్లా బిజెపి నాయకులు దీనిపై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఎన్‌ఆర్‌జిఎస్‌కు నిధులు తక్కువ చేశారని అన్నారు. 2018,22 వరకు నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రూ. లక్షా 5 వేల 314 కోట్లను ఖర్చు పెట్టకుండా సరెండర్ చేసిన అసమర్థ ప్రభుత్వమని ఆరోపించారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

విరగబోసిన మామిడి పూత..!

పసుపు కలర్ తో రాలుతున్న పిందెలు...
పెట్టిన పెట్టుబడికి అందని మామిడి.
అప్పుల బాధలతో రైతు కౌలు రైతులు.

వీపనగండ్ల,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : గత సంవత్సరంలో కన్నా మామిడి పూత ఈ సారి చెట్టుకు ఇరగ పూయడంతో రైతు కౌలు రైతులు ఆశతో సంతోషాలతో మురిసిపోయారు.ఈ సంవత్సరము మామిడి పంట దిగుబడి బాగా వస్తుందని అనుకుంటున్నా రైతులకు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోగా పూత రాలడంతో పాటు కొంత ముందుగా వచ్చిన మామిడి పిందెలు పసుపు కలరు ఏర్పడి రాలిపోవడంతో పెట్టుబడి పెట్టిన రైతులు కౌలు రైతులకు బాధలు అప్పులు మిగులుస్తున్నాయి.అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంవత్సరం నవంబరు డిసెంబరు నెలలో ముందుగా వచ్చినటువంటి మామిడి పూతలు అంతంత మాత్రమే రావడమే కాక వాటికి పిందెలు ఏర్పడి కొంత ఆశాజనకంగా ఉన్న విషయాన్ని రైతులు పరిశీలించి ఈ సారి కాపు బాగానే వస్తుందని అనుకొని మురిసిపోయారు అంతేగాక జనవరి నెలలో మామిడి తోటలకు రాని పూతలు అన్నింటికీ కూడా మొత్తం రావడంతో రైతులలో ఆనందం వెల్లివిరిసింది అంతలోనే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోగా రాత్రిపూట చల్లదనము మేఘాలు మబ్బుగా ఏర్పడి తగిన శాతంలో వేడిమి లేకపోవడం వల్ల పూర్తిగా ఆశించి వచ్చినటువంటి పూత చల్లటిమీదురుగాలులకు మొత్తం రాలిపోవడం మొదలుపెట్టింది దీన్ని గమనించినటువంటి రైతులు ఈ సారి మొదటగా వచ్చినటువంటి పూతలను చూసి పంట దిగుబడులు బాగానే వస్తాయి అనుకున్న తరుణంలో ఈ రకమైన టువంటి పూతలు వచ్చి ముందుగా వచ్చినటువంటి మామిడి పిందెలు రాలిపోవడం మొదలుపెట్టాయి అని అంటున్నారు.ఈ విధంగా రాలిపోవడంతో ఇటు పూత అటు పిందెలు రాలడంవల్ల రైతు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రావడం లేదని రైతులు అంటున్నారు అయితే ప్రధానంగా రాష్ట్రం మొత్తంలో మామిడి సాగు మూడున్నర లక్షల ఎకరాలకు పైగా మామిడి తోటలు రైతులు సాగు చేస్తున్నట్లు సమాచారం ఈ తోటలు నల్గొండ వరంగల్ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలలో సాగు ఎక్కువగా చేస్తున్నట్లు సమాచారం ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 66వేల ఎకరాలకు పైగా ఈ మామిడి తోటలో సాగు చేస్తున్నట్లు సమాచారం అయితే ఎక్కువగా నాగర్ కర్నూల్ జిల్లాలో 34 వేల ఎకరాలకు పైగా సాగు చేస్తున్నట్లు సమాచారం దీనితోపాటు మహబూబ్‌నగర్ లో 9.329 జోగులాంబ గద్వాల జిల్లాలో 4,500 నారాయణపేట జిల్లాలో 2,300 వనపర్తి జిల్లాలో 15 వేల ఎకరాలకు పైగా సాగు మామిడి వాణిజ్య పంటపై రైతులు ఎక్కువగా సాగు చేసేటందుకోసం ఇంట్రెస్ట్ చూపిస్తున్న తరుణంలో పూతలు వచ్చినటువంటి పిందెలు నిలబడపోయేసరికి కొత్తగా మామిడి పంటలను సాగు చేసేటటువంటి రైతులు కూడా ఆసక్తి చూపలేకపోతున్నారు.అయితే ప్రధానంగా ఎకరాకు 70 చెట్లు పెట్టి రైతులు సాదుకుంటున్న సమయంలో మామిడి తోటలు కాపు సరిగ్గా రాక రైతులు తల్లడిల్లిపోతున్న సందర్భాన్ని ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు.ప్రధానంగా ఏ పంటలు చూసినా వాతావరణ పరిస్థితులు చాలా ఎత్తడం వల్ల మామిడిలో రైతు దిగుబడిని పెంచలేకపోతున్నాడని అంటున్నారు.దీనితోపాటు పంట పండించి హైదరాబాదు లాంటి బాటసింగారం మార్కెట్ కు తీసుకపోగా ధర లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ఈ ప్రాంత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ప్రస్తుతం మామిడి తోటలకు ఆశించిన పూత వచ్చినప్పటికీ తెల్ల పూత ఎర్ర పూత రావడం వల్ల పిందెలు సరిగ్గా రావడం లేదు అని రైతులు అంటున్నారు.అయితే శాస్త్రీయంగా శాస్త్రవేతలు చెబుతున్న విషయాన్ని మామిడి తోటలకు ఎక్కువ శాతం మగ పూత రావడం వల్ల పూత రాలిపోతుందని కొంత వాతావరణ పరిస్థితుల కారణంగా అంటున్నారు దీనితోపాటు మామిడి తోటలకు తేనెమందు పురుగు ఆశించి వచ్చిన పిందెల పై బంక తెగులు కారడం వల్ల బిందె సైజు పెరగకపోవడం వల్ల దిగుబడి కూడా తగ్గుతుందని రైతులు అంటున్నారు.వీటికి పరిష్కారం మార్గంగా ప్రభుత్వం ఏదైతే వాణిజ్య పంటలు పెట్టాలి అని రైతులను ప్రోత్సహిస్తుందో అదే రూపకంగా వరి ధాన్యానికి రేటు ధరను ఏ విధంగా అయితే కేటాయిస్తుందో మామిడి కి కూడా ఒక నిర్దష్టమైనటువంటి ధరను కేటాయించినప్పుడే రైతులు మామిడి పంటను పండించడానికి ఆసక్తి కనపరుస్తారని రైతులు నక్క నరసింహా నక్క రాముడు పళ్ళ ధర్మారెడ్డి తదితర రైతులు అంటున్నారు.ఎప్పుడైతే ప్రభుత్వము మామిడి రైతుల పై సానుకూలంగా స్పందించి రేట్లు ప్రకటిస్తదో అప్పుడే ఈ వాణిజ్య పంట పై రైతులు పండించడానికి ముందుకు వస్తారని వారు అంటున్నారు.

పసుపు కలర్ తో రాలిపోతున్న పిందెలు

మామిడి చెట్టుకు విరగబోసిన పూత

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రతిభ పరీక్ష

లింగాల,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రతిభా పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రతిభా పరీక్షలో 456 మంది విద్యార్థులకు 444 విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు మంచి వాతవరణంలో పరీక్షలు రాశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించినట్లు ప్రిన్సిపాల్ డి. బాలస్వామి తెలిపారు.

లింగాలలో పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులు

పరిమితికి మించి వైద్యం చేయొద్దు..

అలంపూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయొద్దని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని లేనిపోని ప్రయోగాలు చేసి తప్పు చేయొద్దని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం అలంపూరు చౌరస్తాలో ఓ ప్రవేట్ స్కూల్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ఆర్ఎంపీ వైద్యుల అవగాహన సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైద్య చికిత్సలకోసం వచ్చే రోగులపట్ల బాధ్యత వ్యవహరించాలని సూచించారు.అనంతరం ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ఆర్ఎంపీ వైద్యులకు సంబంధించిన పలు సమస్యలు గురించి ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేని ఆర్ఎంపి వైద్య బృందం శాలువా కప్పి పూలమాలలు, వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిశోర్, ఆర్ఎంపీ, డాక్టర్లు మురళీధర్, హుస్సేన్, ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే..

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన మర్రికుంటకు చెందిన హరి (ఆర్ఎంపి)నీ ఆదివారం బాధితుడి నివాసంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం నీమ్స్ ఆసుపత్రిలో చేరాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు తాను చూసుకుంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య,పట్టణ అధ్యక్షులు చీర్లవందర్,కౌన్సిలర్లు విభూది నారాయణ,చీర్ల సత్యం సాగర్,నాయకులు చీర్ల జనార్దన్,శివకుమార్, రాములు,అంజి,సత్యం,వాల్యానాయక్,కార్యకర్తలు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాయపల్లి మాజీ సర్పంచ్‌కు ఘనసన్మానం..

-హాజరైన యంపీపీ,పిఏసిఎస్,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు

దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం వెంకటాయపల్లి మాజీ సర్పంచ్ సక్కరి అంజనేయులును ఆదివారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, దేవరకద్ర వ్యవసాయమార్కెట్ చైర్మెన్ ఉమ్మిగారి వెంకటేశ్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచుల పదవికాలం ముగియడంలో సర్పంచ్‌కు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్ దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సక్కరి అంజనేయులు ప్రసంగిస్తూ తన పదవికాలంలో అన్ని విధాలుగా సహకరించిన గ్రామస్థులకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.తన హయాంలో జరిగిన అబివృద్ది పనులను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రమ్మ,వార్డుసభ్యులు కావలి రఘు,బంగారు బాలరాజ్,కొమ్ముల నరేశ్,నాయిని భాగ్య,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కావలి బాల సాయి,యూత్ నాయకుడు మామిళ్ళ నరేశ్ తదితర గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో బిజేపి వాల్‌పేయింటింగ్ ప్రారంభం..

-హాజరైన పవన్,ప్రశాంత్

దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవరకద్రలో ఆదివారం బిజేపినాయకులు వాల్‌పేయింటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవరకద్రలో గోడలపై వారు పార్టీ పేయింటింగ్‌లు వేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గోడలపై వాల్ పేయింటింగ్ ఉండాలని వారు పార్టీ కార్యకర్తలకు సూచించారు.అలాగే పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవన్న,కృష్ణంరాజు,నారాయణరెడ్డి,నాగిరెడ్డివెంకటేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, అమరేందర్,అంజి,తిమ్మన్న,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,వాకిటి అంజనేయులు,పడమటి మహేశ్, రాజు,నట్టలి కృష్ణయ్యలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి..

అమరచింత,ఫిబ్రవరి4,ప్రభాతవార్త : దేశంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు భాస్కర్,ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వారన్నారు.ఇప్పటికైనా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగ,కార్మిక,రైతు వ్యవసాయకార్మికుల విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 14న సమ్మె నిర్వహిస్తున్నామని పనిచేస్తున్న కార్మికులు భారీగా పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి,బి వెంకటేష్,బుచ్చన్న,రాజన్న,అజయ్,వెంకటేష్,శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుల జన్మదిన వేడుకలు

దేవరకద్ర,ఫిబ్రవరి04ప్రభాతవార్త:దేవరకద్రలో శనివారం రాత్రి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా బీఆర్ఎస్‌మండల పార్టీమాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడుకలను శ్రీ వీరగురు ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వ రాముతో పాటు యూనియన్ సభ్యులు శ్రీకాంత్‌యాదవ్‌కు పూలమాలలు వేసి సన్మానించారు.బీఆర్ఎస్ నాయకులు కూడ సన్మానించారు. స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్ యూత్ నాయకుడు చల్మారెడ్డి జన్మదిన వేడుకలను కూడ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ యూత్ నాయకుడు చల్మారెడ్డికి పూలమాలతో సన్మానించారు. కేక్ తినిపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ..!

అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

స్వామి వారికి హారతి ఇస్తున్న దేవస్థానం చైర్మెన్

దేవరకద్ర,ఫిబ్రవరి04 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు.రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఒ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలిసభ్యులు,పర్యవేక్ష కుడునిత్యానంద చారి,సిబ్బంది శ్రీకాంత్,సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న అవార్డు గ్రహీత ఎల్ కెఅద్వానికి పాలాభిషేకం చేసిన జిల్లా పట్టణ అధ్యక్షుడు బచ్చురాం

పాలాభిషేకం చేస్తున్న జిల్లా పట్టణ అధ్యక్షుడు బచ్చురాం

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : వనపర్తిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు.బచ్చు రాము ఆధ్వర్యంలో బిజెపి భారతదేశంలో భీష్ముని లాగా ఉండి వ్యక్తి ఎల్ కె అద్వాని భారతరత్న అవార్డును గ్రహీత కి పాలాభిషేకం చేయడం జరిగింది.భారతదేశంలో రెండు పార్లమెంటు సభ్యులు ఉన్నప్పుడు ఎల్కే అద్వాని జన సంఘంలో చేరడం జరిగింది.ఆ రోజు నుంచి ఈ రోజు వరకు 400 సీట్లు పై చిలుకు వచ్చే విధంగా బిజెపిని పటిష్టంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ పాల్గొన్నారు.నారాయణ మాట్లాడుతూ ఎల్కే అద్వాని పాకిస్తాన్‌లో పుట్టిన ఎల్కే అద్వాన్ భారతదేశం లోకి వచ్చినప్పుడు జన సన్‌గం పుట్టింది ఎల్కే అద్వాని వారు జన సంఘాల చేరడం ఆ రోజు నుంచి కాంగ్రెస్ చేస్తున్న అఘాయిత్యాలను పాకిస్తాన్ దుర్మార్గాలను ఎదుర్కొంటూ భారతదేశంలో రామున్ని అయోధ్యను మసీదుగా నిర్మించడం మనస్థాపానికి చెందిన ఎల్కేజీ 1984లో రథయాత్ర చేయడం జరిగింది రథయాత్ర దాదాపు30నుంచి 40 సంవత్సరాల మధ్యలో అప్పుడు పార్లమెంటు సీట్లు రెండే ఉన్నాయి కేవలం ప్రతి ఒక్క హిందువు రథయాత్రలో పాల్గొనేటట్లుగా రాముని అయోధ్యను నిర్మించాలని సంకల్పంతో దృఢనిశ్చయంతో మనకు జనవరి 22న నిర్మించడం జరిగింది.పాకిస్తాన్తో కొన్ని శక్తులు కలిసి ఎల్కే అద్వాని వస్తే పాకిస్తాన్ ఉండదని భయభ్రాంతులకు గురై వాజ్‌పేయికి ప్రధానిగా బిజెపి చేయడం జరిగింది.అప్పుడున్న ఓం మినిస్టర్ ఎల్కే అద్వాని నీ హెూం మినిస్టర్ ఇవ్వడం జరిగింది.అప్పటినుండి ఈరోజువరకు బిజెపికి వెన్నముక్క అంటివైన ఎల్కే అద్వానికి భారతరత్న అవార్డు ఇవ్వడం భారతదేశ ప్రధానికి ఎంతో సంతోషకరమైన అని తెలిపినారు.నరేంద్ర మోడీ చేతిలో అయోధ్య రాముని ప్రతిష్టను జరగడం దేశ ప్రజలు సంతోషిస్తున్నారని ఎల్కే అద్వానినీ కొన్ని ఆడినారు స్థానిక రాజచౌరస్తాలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా పాల్గొనడం జిల్లా అధ్యక్షుడు నారాయణ,జిల్లాకార్యదర్శి.చిత్తారిప్రభాకర్ జిల్లాఉపాధ్యాక్షులు రామన్న వెంకటేశ్వర్‌రెడ్డి విష్ణువర్దన్ రెడ్డి సుమిత్ర మ్మ పార్లమెంటు కోకోనర్ ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి బాబురావు పెద్దిరాజు సొమెల్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అధికార ప్రతినిధి బాబురావు పెద్దిరాజు సామెల్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పట్టణ కార్యదర్శి రాయన్న సాగర్ విక్రమ్ రాములు పాల్గొన్నారు.

జంగిల్ సాబ్ ఉర్సు సందర్భముగా సాంస్కృతిక కార్యక్రమాలు..

ముఖ్య అతిథిగా పాల్గొన్న తనయుడు సాయి సాకేత్ రెడ్డి

ధరూర్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని నీలహళ్లీ గ్రామంలో జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా డ్యాం వెంకటన్న, కళాబృందంతో విద్యార్థి విద్యార్థులచే ఆటపాటలు ఘనంగా జరిగాయి. కళాబృందం రంగస్వామి అంబికా వెన్నల వారి శిక్షణ ఇచ్చిన వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు 25 రోజులు శిక్షణ ఇచ్చి చక్కగా విద్యార్థి విద్యార్థినిలు చాలా అద్భుతంగా డాన్సులు చేశారని డ్యాం వెంకటన్న సంతోషంగా ఉందని తెలిపారు. జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా సాంస్కృతికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు. డ్యాం వెంకటన్న కిగ్రామ పెద్దలు ఎంపీటీసీ, నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు. జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమానికి సభా అధ్యక్షన ఇచ్చిన గ్రామ పెద్దలకు నా యొక్క నమస్కారం అని ఉప్పెర్ కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికి జంగిల్ సాబ్ ఉర్సు శుభాకాంక్షలు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పడం జరిగింది. ఇలాగే గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా అన్ని కార్యక్రమాలు చేయాలని గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉంటే అప్పుడు గ్రామం అభివృద్ధి చెందుతుంది. డ్యాం వెంకటన్న మాట్లాడుతూ సాంస్కృతికి కార్యక్రమంలో చాలా చక్కగా అలంకరించిన వేణు సౌండ్ సిస్టం స్టేజ్ మేనేజ్‌మెంజ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరోజ, ఈరన్న, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, ఉపసర్పంచు రంగస్వామి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మనాయుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు, విజయ్ గౌడ్, విక్రమ్ గౌడ్, కుర్వ దుబ్బన్న, కృష్ణ, వెంకటేశ్, వీరేశ్, రాజు, చిన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం..

ఆల్ ఇండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో నిరసన

అమరచింత,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయంగానే పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి నిరసిస్తూ ఆదివారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో రోడ్డు పై ఆలిండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ సభ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు,బి వెంకటేష్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతందానికి మొండి చేయి చూపించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం జడ్జెట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు నష్టం జరిగే బడ్జెట్ ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చే బడ్జెట్ ఆమోదించారని ఆయన అన్నారు.దేశంలో 14.75 కోట్లు మంది రైతులు వ్యవసాయ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించా లని,బడ్జెట్లో రైతంగానికి నిధులు పెంచాలని ఆయన కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజా,మోహన్,శంకర్,మాసన్న,శివకుమార్,అశోక్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మరక్షణ,మానసిక దృడత్వాన్నికి అవసరం:నందిమల్ల అశోక్

మెడల్స్ బహుకరిస్తున్న నందిమల్ల అశోక్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : చంద్రశేఖర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు మాస్టర్ విజయ్ ఆధ్వర్యయులో అక్షర కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 400 మంది ఈపోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్‌మోడల్స్ బహూకరించారు.ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ చాలా ఏండ్లుగా కరాటే అభివృద్ధి కోసం విద్యార్థుల శిక్షణకోసం విజయ్ కృషిచేస్తున్నారు.అనిఅభినందించారు.చదువుతో పాటు విద్యార్థులు కరాటేలో శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మస్థయిర్యం పెరుగుతుందని మానసిక దృడత్వంతో పాటు ఆత్మరక్షణ కూడా కరాటే ఉపయోగపడుతుందని అన్నారు. ఇందులో పాల్గొన్న భావనసాయి బ్లాక్ బెల్ట్ స్పోరింగ్లో బంగారు పతకంతో పాటు గ్రాండ్‌ఛాంపియన్ షిప్ పొందింది.బ్లాక్ బెల్ట్ కటాఫ్ నందు పరుశురాం ఛాంపియన్ షిప్‌పొందాడు.ఈకార్యక్రమంలో అనుజ్ఞారెడ్డి.అక్షరస్కూల్ కరస్పాండెంట్ రాజవర్దన్ రెడ్డి,మాస్టర్స్ చెన్నయ్య,గోపాల్,పరమేష్, పెబ్బేర్ అంజి,పి.ఈ.టి లక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రయ నిర్వాహకులు సి.విజయకుమార్ ని నందిమల్ల.అశోక్ సన్మానించారు.

బాలింతలకు దుప్పట్ల పంపిణీ

బాలింతలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న

మక్తల్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ సీనియర్ సభ్యులు రాజుల ఆశిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు దుప్పట్లు, పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి. అంబదాసురావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. వివిధ సందర్భాలతో పాటు లయన్ సభ్యులు పుట్టినరోజులు, పెళ్లి రోజు సందర్భాల్లోనూ ప్రత్యేక కార్యక్రమంలో చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, డివిచారి, సుకన్య శేఖర్, రవికుమార్‌గౌడ్, ఆడం శ్రీనివాస్, ఆడం సత్యనారాయణ, సిద్ధలింగయ్య, విక్రమ్‌రెడ్డి, కొండ విజయకుమార్ పాల్గొన్నారు.దృశ్యం

శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవరకద్రలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ నాయకుడు కేవి రాజు మనుమరాలు వెన్నెల జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారి వెన్నెలను ఆయన ఆశిర్వదించారు.ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరయ్యారు.

మెకానిక్ కుటుంబానికి అండగా నిలిచిన బైక్ మెకానిక్ అసోసియేషన్

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మెకానిక్‌లు

ఇటిక్యాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న రాజేష్ అనారోగ్యకారణాలతో కొన్నిరోజుల క్రితం మృతిచెందారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు జోగులాంబ గద్వాల జిల్లా బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఎర్రవల్లి, అయిజ,మల్దకల్, ధరూర్, గట్టు, మాచర్ల, మండలాల నుండి బైక్ మెకానిక్‌లు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎర్రవల్లిలోని బాధిత కుటుంబానికి 43వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని అదుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బైక్ మెకానిక్‌లు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప దేవాలయానికి ఐరన్ వితరణ..

కల్వకుర్తి,ఫిబ్రవరి03 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయానికి రూ.5లక్షల విలువ చేసే ఇనుప సీకులను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్రతిఒక్కరు దైవచింతనలో పాలు పంచుకోవాలన్నారు. ఆలయ నిర్మాణానికి ఇనుప సీకులను అందించిన ఉప్పల వెంకటేష్‌కు ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంట్ కాంగ్రెస్ యూత్ ఇన్‌చార్జిగా వంగ భాస్కర్‌గౌడ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఇన్‌చార్జిగా పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగ భాస్కర్‌గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిలు సురభి దివేది, ఖలీల్, యూత్ కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షులు శివసేనారెడ్డి రాష్ట్రమంత్రివర్యులు జూపల్లి కృష్ణారావులకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రచారంచేసి ఖచ్చితంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తానన్నారు.

ఘనంగా మగ్దుమ్ మోహియోద్దిన్ జయంతి వేడుకలు..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్‌లో స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఫౌండర్ మగ్దుమ్ మోహియోద్దిన్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మోహియోద్దిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహియోద్దిన్ ఆశయాలను సాధిస్తామని, ఉపాధ్యాయుల సమస్యల సాధనకు, సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళి, రాష్ట్రకార్యదర్శి కె.రమేష్, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.మధుసూదన్‌రెడ్డి, కే.సురేష్‌బాబు, పలు మండలాల అధ్యక్షులు మద్దిలేటి బాలస్వామి, రామేశ్వర్‌రావు ఉన్నారు.

ఆలయా బాగోగులు చూడాలి:శ్రీనివాసులు

గోపాలపేట,ఫిబ్రవరి 4,ప్రభాత వార్త : పూర్వం సంస్థానా అధ్యక్షులు నిర్మించిన ఆలయం ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాయి అలాంటి ఆలయ బాగోగులను చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి ఎండోమెంట్ అధికారులు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు తీసుకుంటే బాగుంటుంది.

మురుగునీరు రాకుండా చూడాలి...

రంగాచారి ఆలయ పూజారి గోపాలపేట

నిత్యం ఉదయాన్నే భక్తులు దైవదర్శనానికి వస్తుంటారు.తెల్లవారుజామునే సంధ్యావందనం ముగించుకుని ఆలయానికి వస్తున్న భక్తులు బురదలో నడిచి వస్తున్నారు.ఆలయం వెనకాల నుండి భక్తులు రాలేక చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.కాబట్టి ఆలయం చుట్టుపక్కల ఉన్న గృహ నివాసం ఉన్నవారు మురుగునీరు ఆలయం వెనకాల లేకుండా చూడాలి.

జ్ఞానామృత కళా మండలి అధ్యక్షులుగా శంకరయ్య..

కోయిల్‌కొండ, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిల్‌కొండలో మండల జ్ఞానామృత కళా నాట్యమండలి సభ్యులు మాస్టర్ కిషన్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశమై నూతనంగా జ్ఞానామృత కళానాట్య మండలి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జ్ఞా నామృత కళా నాట్యమండలి అధ్యక్షులుగా కావలి దర్గా శంకరయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా నల్లవల్లి గ్రామానికి చెందిన నీలారెడ్డిని, కార్యదర్శిగా తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శులుగా రఘుపతి, వీరన్నపల్లి బాలయ్య, కోశాధికారిగా ఎం. రాములు, సలహా దారులుగా బి. గోవర్ధన్, కె. రఘునాథ్‌రెడ్డి, శివకుమార్, పెద్దింటిరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జ్ఞానామృత కళా నాట్యమండలి అధ్యక్షులు కె. శంకరయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అంతరించి పోతున్న కలలకు జీవం పోస్తూ కళామతల్లిని మండలంలో గుర్తించడం జరుగుతుందన్నారు. దాదాపుగా 20 సంవత్సరాల పాటు మండలంలో కళామతల్లిని బ్రతికిస్తూ గ్రామీణ ప్రాంతాలకు కళామతల్లి ఉనికిని చాటిచెప్పే విధంగా ప్రయాణం కొనసాగుతుందన్నారు. మండలంలో ఎన్నో రకాల నాట్యమండలిని ప్రదర్శింప జేయడం జరిగిందన్నారు. ఇకముందు నుంచి ప్రతి ఒక్కరూ కలను ఆదరించే విధంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో కళనాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

మక్తల్,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : మక్తల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. తల్లి రాములమ్మ సిస్టర్, భార్య వాకిటి లలిత, కుమారుడు అచ్యుత్ రామ్‌తో కలిసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో వారిదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శాలువా కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంతో పాటు అందరూ బాగుండాలని దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

కన్న కూతురునే కడతేర్చిన కసాయి తండ్రి..

కన్నతండ్రి చేతిలో బలైన చిన్నారి శశికళ (ఫైల్)

బిజినేపల్లి,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే కాలయముడిగా మారి అభం శుభం తెలియని పాలుగారే 14 నెలల కన్నకూతురిని కడతేర్చాడు. పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాంరెడ్డిపల్లి తండాకు చెందిన కేతావత్ తిరుపతినాయక్‌కు గంగారం పరిధిలోని కిమ్యాతండాకు చెందిన శివలీలతో రెండేళ్లక్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటూ ఆటో నడుపుకుంటూ భార్య బిడ్డ శశికళ (14 నెలలు)తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న నిందితుడు తిరుపతినాయక్ ఆమెతో నిత్యం గొడవ పెట్టుకునేవాడు. భర్త వేధింపులు భరించలేక భార్య శివలీల మియాపూర్‌లోనే కూలీ చేసుకొని బతుకుతున్న తల్లిదండ్రుల వద్దకు పాపతో సహా వెళ్లిపోయింది. భార్య కాపురానికి రాకపోవడంతో శనివారం సాయంత్ర భార్య దగ్గరకు వెళ్లి గొడవపడి 14 నెలల కూతురు చిన్నారిని వెంటబెట్టుకొని తనసొంత గ్రామమైన రాంరెడ్డిపల్లికి తీసుకొచ్చాడు. పూటుగా మద్యం సేవించి మద్యం మత్తులో తల్లిపై కక్షతో శనివారం అర్ధరాత్రి తర్వాత చిన్నారి నోరుమూసి, గొంతు పిసికి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడు. ఆదివారం ఉదయం మద్యం మత్తు దిగిన తర్వాత ఆటోలో పసిపాప మృతదేహంతో సహా పోలీస్ స్టేషన్‌కు వచ్చి నిందితుడు లొంగిపోయాడు. ఈ ఘటనపై భార్య శివలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపాల్‌నాయక్ తెలిపారు.

బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేసిన మంత్రి

అయిజ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉత్తనూ ర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ధ్వనంతరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆదివారం హైదరాబాదులోని సెక్రటేరియేట్‌లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆలయ కమిటీ వారితో కలిసి విడుదల చేశారు. ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ఈనెల 12నుండి 18వ తారికు వరకు వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే జాతీయ స్థాయి రైతు సంబరాలు, అంతరాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెం ట్ కార్యక్రమాలలో పాల్గొనుటకు మంత్రి సముకుత వ్యక్తం చేశారని ఆలయ కమిటీ వారు తెలిపారు. అంతకుముందు ఏఐ సిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీవై ర్మన్ బ్రహ్మోత్స వాల నిర్వాహకులు పులకుర్తి గౌతమ్‌రెడ్డి, రైతు సంబరాల కన్వీనర్ మందాడి చిదంబర్ రెడ్డి, రైతు సంబరాల వ్యాఖ్యత నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్..

వీపనగండ్ల,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడు తున్న బడ్జెట్ కార్పోరేట్లకు కట్టబెట్టడం కోసమేనని సిపిఎం పార్టీ వన పర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ అన్నారు.ఆదివారం నాడు సిపి ఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ 2024,25 కేంద్ర బడ్జెట్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు ఎలాంటి ప్రయోజనాం చేకూర్చలేదని ఈ సందర్భంగా ఆయ న అన్నారు.మహబూబ్‌నగర్ మీదుగా నూతనంగా రైలు మార్గాలను క్రమబద్ధీకరించే అంశాలనే మర్చిపోయారని ఎన్నికలు వచ్చిన సందర్భంలో అవి గుర్తుకొస్తాయి తపనప బడ్జెట్లో కేటాయింపులు చేసేట ప్పుడు గుర్తుకు రావాలని ఆయన విమర్శించారు.అదేవిధంగా వ్యవ సాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది. రూ.1,17,528.79కోట్లు మా త్రమే వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు,మౌలిక వసతులు కల్పిస్తు న్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వా స్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నది. దేశం బాగుకు పేదలు,యువకులు,మహిళలు,రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు,రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. పియం కిసాన్ నిధి కింది 11.8 కోట్ల మంది కి సంవత్సరానికి రూ.6000 ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్ లో చెప్పారు.దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ జరుగు తున్నది.సన్న చిన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఫసల్‌భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్‌భీమా కైలు వస్తు న్నాయి.అవి కూడా జరిగిన నష్టంలోని 25 శాతానికి మించడం లేదు.ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు అర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్‌భీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటకు వచ్చాయి.దేశాన్ని వ్యవ సాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ,వ్యవసాయోత్ప త్తు లపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గి స్తున్నారు.గతంలో ఉపసంహరించుకున్న 3నల్ల చట్టాలను మరోక ణంలో అమలు జరపడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది.తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణ యించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.ఈ సమా వేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్,మండల కార్యదర్శి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి కూడా సభ్యులు మహబూబ్ భాషా, మురళి,కొండల కమిటీ సభ్యులు బాల గౌడ్,సిహెచ్ వెంకటయ్య, ఆశన్న,ఈశ్వర్,వీ కృష్ణయ్య,నిరంజన్,కాజా హుస్సేన్,రవి ప్రసాద్, రాముడు,ముత్యాలు,నవీన్,వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

సొంత హక్కుల కోసం పోరాటమే మా బీఆర్ఎస్ పంతం ..

కృష్ణా జలాలపై పూర్తి నిర్వహణకై కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీ బోర్డుకు అప్పగించడాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకించిన మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ధరూర్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.ఆర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పాల్గొని కృష్ణ నది యాజమాన్య బోర్డుకు రాష్ట్రంలోని ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర హక్కులను తీవ్రంగా దెబ్బతీసి ప్రాజెక్టుల అప్పగింతపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ హక్కుల పరిరక్షణకు బిఆర్ఎస్ ఎలా పనిచేసింది. కృష్ణ జలాలలో హక్కుల రక్షణకు ఎంతగా శ్రమించింది. నీళ్ల , నిధులు నియామకాల కోసమే స్వరాష్ట్ర ఉద్యమం చేసింది. అటువంటి ఉద్యమం ద్వారా కృష్ణా నదులు జలాలపై స్వయం నిర్ణయాలు తీసుకుని హక్కు టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే ఇచ్చింది. అటువంటి విధానానికి స్వస్తి పలికి మళ్లీ కృష్ణా నదిపై కేంద్ర పెత్తనం ను పెంచి తర్వాత మన నీటి వాటాలను తగ్గించడానికి బోర్డు ఒప్పందం మరొకసారి రైతులను 60 సంవత్సరాలు అంధకారంలో నిట్టడానికేనా మీ ఒప్పందాలు ఇవి రాయితులు గమనిస్తూనే ఉన్నారు. మా నాయకునికి అవగాహన రాహిత్యం లేదంటున్నారు. మీకు ఉన్న అవగాహనతోనే నేడు నెట్టెంపాడు ప్రాజెక్టు లీకేజీలు రెండు టీఎంసీల కష్టలు రెండు పంటలకు నీరు అందించలేని తిప్పలు, నోరు ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఇక్కడ ఎవ్వరు ఊరుకోరు మీ విధానాలతో 60 సంవత్సరాలు గోసపడ్డాం. త్రాగునీటికి నోచుకోలేదు. సాగునీటికి నోచుకోలేదు. తొమ్మిది గల తొమ్మిది గంటల కరెంటులో మూడు గంటలు కూడా సక్కగా లేని పరిస్థితి మీ పరిపాలనలో అటువంటి అఘోరమైనటువంటి విధానాలను మార్చి ప్రణాళిక బద్దకమైనటువంటి సాగునీటి విధానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే గద్వాల ప్రాంతంలో 1 లక్షల 36 వేల ఎకరాలకు నెట్టెంపాడు ద్వారా నీళ్ల అందించిన ఘనత మా నాయకుడు మీరేదో మాట్లాడుకోవాలని అవగాహన రాహిత్యం లేకుండా మాట్లాడితే మరొకసారి రైతు ఉద్యమం తప్పదు మీ పార్టీకి. మీ కాంగ్రెస్ వాళ్లకి చేసి బిఆర్ఎస్‌లో కలుస్తానని చెప్పిన మీ జానారెడ్డికి గుర్తుకు తెచ్చుకోండి. ఏది ఏమైనా స్వరాష్ట్ర ప్రయోజనాలను సాగు రైతుల బ్రతుకులను దృష్టిలో ఉంచుకుని కేఆర్ఎంబి బోర్డుకు మీరు ఇస్తున్నటువంటి సంపూర్ణ హక్కులను వెనక్కి తీసుకోకపోతే మరో పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డిఆర్ విజయ్‌కుమార్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ధరూర్ మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు సర్వారెడ్డి, డి.వై.రామన్న, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ రాముడు, నాయకులు సత్తన్న, శ్రీనివాసులు, రాముడు, నర్సింలు, దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావోలో భాగంగా క్రీడలు ప్రారంభం..

క్రీడలు ప్రారంభిస్తున్న దృశ్యం

మక్తల్,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, జిల్లా యువ జన, క్రీడాశాఖ సహకారంతో మక్తల్ ప్రాజెక్టు పరిధిలో బడి బయటి అమ్మాయిలు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి సిఐ చంద్రశేఖర్ హాజరై బాలికలు ఈ సమాజంలో ఉన్నంగా జీవించాలని బాల్య వివాహాలు నిరోధించాలని, అవకాశాలు కల్పించుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం గురించి వివరించారు. అలాగే జిల్లా యువ జన క్రీడాశాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆటల పోటీలు నిర్వహించాలని సూచించారు. బాలికలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్, సిడిపిఓ సరోజిని, వార్డు కౌన్సిలర్ ప్రసన్న, టియుపిఎస్ ప్రెసిడెంట్ రవిందర్, పిఆర్‌టియు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌యుటిఎ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, అమ్రేష్, రాఘవేందర్, స్వప్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన వస్తువులను ప్రజలకు అందించాలి..

పాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న సిఐ

మక్తల్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : పట్టణంలోని జాతీయ రహదారికి పక్కన అంబేద్కర్ నగర సమీపంలో ఏర్పాటు చేసిన బేకిహౌజ్ బేకరిని మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్,సబ్ ఇన్స్‌పెక్టర్ భాగ్యలక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారిని యజమానులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిక్కమోస్ బేకరీ నిర్వహిస్తున్న యజమానులకు సిఐ పలు సూచనలు చేశారు. నాణ్యతతో కూడిన వస్తువులను ప్రజలకు అందించాలని కల్తీ లేకుండా ప్రజల మన్ననలు పొందే విధంగా ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా బేకరీని కొనసాగించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీలో దాదాపు 200 రకాల స్వీట్లు తయారు చేస్తున్నారని అన్నారు. అభినందిస్తూ మంచి నాణ్యమైన పౌష్టికమైన మిఠాయిలను కేకులను వివిధ ఆహార పదార్థాలను అందించాలని వారు సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు యజమాని కృష్ణ మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచ్‌కు ఘనంగా సన్మానం..

కంసాన్‌పల్లిలో సన్మానిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : మండలంలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన తాజా, మాజీ సర్పంచ్ కర్నె లక్ష్మినారాయణను ఆదివారం ఘనంగా సన్మానించారు. కంసాన్‌పల్లి గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు అందించిన సేవల పట్ల కొనియాడారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కటచేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాలకు హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, కంసానిపల్లి గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు కట్ట అచ్యుతారెడ్డి, గోపిరెడ్డి రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, కట్ట శేఖర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్‌లు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి..

బిజ్జారం గ్రామానికి చెందిన డా.యంగల్ తిమ్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

తిమ్మారెడ్డిని సన్మానిస్తున్న వైద్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి డా. యంగల్ తిమ్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆయన స్వగ్రామం మల్దకల్ మండలం బిజ్వార్. ఆదివారం కరీంనగర్‌లో జరిగిన తొమ్మిదవ ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్రస్థాయి సదస్సులో తిమ్మారెడ్డిని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం తిమ్మారెడ్డి ఉస్మానియా మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రిలో ప్రొఫెసర్,ఆర్థోపెడిక్ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో నిజామాబాద్ మెడికల్ కళాశాలలోనూ ఆయన ఆర్థోపెడిక్స్ విభాగం హెచ్‌డిఓగా పనిచేశారు. గద్వాల ప్రాక్టీసింగ్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివిన తిమ్మారెడ్డి, ఇంటర్ ఎంఎఎల్‌లీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. పిజిఐ కళాశాల చండీగర్‌లో జనరల్ సర్జరీ, ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్స్‌లో ఎమ్మెస్ పూర్తి చేశారు. 4 వేల మంది ఎంబిబిఎస్, 600 మంది పిజి విద్యార్థులకు ఆయన శిక్షణను అందించారు. సుమారు 600ల మందికి గాపై రోగులకు మోకాలి చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స (టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ) ఉచితంగా చేశారు. అనేక క్లిష్టమైన ఆర్థోపెడిక్ సర్జరీలను కూడా తిమ్మారెడ్డి సులువుగా చేసి అనేకమంది రోగులు కోలుకునేలా చేశారు. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి సెమినార్‌లలో డా. తిమ్మారెడ్డి ప్రసంగించారు. తమ గ్రామానికి చెందిన డా. తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికవడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బిపి మండల్ విగ్రహం ఏర్పాటు చేయాలి..

యాదవ విద్యావంతుల వేదిక డిమాండ్

సెమినార్‌లో మాట్లాడుతున్న వక్తలు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : బిపి మండల్ విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో, రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయాలని యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లాశాఖ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో వక్తలు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని యాదవ విద్యావంతుల వేదిక కార్యాలయంలో జిల్లాస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలుయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వై.రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యాదవులకు 5 ఎంపి స్థానాలు, స్థానిక సంస్థలలో జనాభా ప్రాతిపదికన యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో ఉపకులాల వారిగా నమోదు చేయాలని కోరారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 18 శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని, యాదవ ఉపకులాలకు ఎస్ఎన్‌టి రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, రెండవ విడత గొర్రెట పంపిణీ కింద నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శాంతన్న యాదవ్, జుర్రు నారాయణయాదవ్, భరత్‌కుమార్ యాదవ్, బత్తుల మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మెండే రాజు యాదవ్, రవికుమార్ యాదవ్, బుచ్చన్న యాదవ్, భీమన్నయాదవ్, కృష్ణ యాదవ్, రేకులంపాటి రామాంజనేయులుయాదవ్, రాములు యాదవ్, వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ఎస్ఐ శివకుమార్‌కు సన్మానం..

రేవల్లి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త : రేవల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సైకి సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.సంవత్సరం కాలం పాటు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా శివకుమార్ కు పోలీస్ స్టేషన్లో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ రేవల్లి నుంచి పెద్దమందడి మండలానికి బదిలీపై వెళ్తున్న మండలంలోని ప్రజలందరూ ఫ్రెండ్లీ సహకరించారని గ్రామస్తులు సహకరిస్తేనే పోలీస్ వ్యవస్థ విధులు నిర్వహించడానికి బాగుటుందని తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎస్సై శివకుమార్ ఫ్రెండ్లీ పోలీస్ గా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మల్లయ్య పోలీస్ సిబ్బంది ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల సిఓఈ ఇంటర్ ప్రవేశ పరీక్ష

ఇటిక్యాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సిఓఈ సెట్ ఇంటర్ గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రంలో 600 మంది విద్యార్థులకు గాను 589 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 11 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్రం చిప్ సూపర్‌డెంట్ తిరుపతయ్య తెలిపారు. పరీక్ష కేంద్రం డిపార్ట్‌మెంటల్ అధికారిగా కే అంజలి పర్యవేక్షించారు.

నేడు టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

కోయిల్‌కొండ, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : నారాయణపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సమావేశం పేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తాలో గలపార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, ప్రధాన కార్య

శామీర్‌పేట గ్రామపంచాయతీ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు

8న కార్మికుల నిరసన ర్యాలీ

శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త మాస ఐఎఫ్‌టియు పిలుపు మేరకు ఈ నెల 8వ తేదీన కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందని కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు కోరారు. ఆదివారం శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన ర్యాలీ విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 8న ఓఎంసి నుంచి కేంద్ర లేబర్ ఆఫీస్ వరకు కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటానికి కార్మికుల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. 8న ఆల్ ఇండియా వర్కర్స్ రిసెస్టెన్స్ డే సందర్భంగ నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగ ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీకాంత్, మండల నాయకులు జి.నాగరాజు, కార్మికు లు ఎన్.కమలమ్మ,డి.కమలమ్మ, ఎన్.సుగుణ, ఎన్.సంతోష, ఎన్. రాములమ్మ, కె.సుగుణ, కె.భారతి, ఎం.కళావతి పాల్గొన్నారు.

కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జ్ఞానమాల కార్యక్రమం

కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం జరిగిన దృశ్యం

కీసర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కీసర మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమం జరిగింది. జ్ఞానమాల కార్యక్రమ అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జ్ఞాన మాల కార్యక్రమం జరిగింది. దీనిలో కీసర పోలీస్ ఇన్స్‌పెక్టర్ వెంకట య్య పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, విద్య అవస రాన్ని వివరించారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే అందరు చదువు కోవాలసి, జ్ఞానంను పొందాలన్నారు. ఎస్ఐ రాజశేఖర్, ఎస్ఐ నాగరాజులు మాట్లాడుతూ యువత మేల్కొనాలని, ఐక్యతో ఉండాలని ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్, శ్యామ్, కె.సంతోష్, ఎం.నవీన్, బి.అంజ నేయులు, జి.సుదాకర్, కె.శంకరయ్య, ఎంపిటిసి కిరణ్‌ప్రవీ ణ్‌జ్యోతి, మాజీ సర్పంచు గంగి మల్లేష్, మాజీ ఎంపిటిసి కె.మల్లేష్, డి.అంజనేయులు మాజీ ఉపసర్పంచు రాజలింగం, వివిధ పార్టీల నాయకులు, కీసర ట్రస్ట్‌బోర్డు సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

మన గుండె పదిలంపై అవగాహన

-బిజెపి నేత పులిమామిడి రాజు

సదాశివపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: మన గుండె పదిలంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామడి రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అప్పటి వరకు ఆరోగ్యం గా అందరితో కలిసి ఉంటూ అప్పటికప్పుడు గుండెపోటుకు గురై నిండు ప్రాణాలను వదులుకుంటున్న సంఘటనలు నిత్యం చూ స్తూ, వింటూ ఉన్నామని విచారం వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలో అనారోగ్యకరమైన జీవన శైలి కారణంగానే గుండెపోటు లు వస్తున్నట్లు తెలుసుకోవాల్సిన అవ సరం ఉందన్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకుకోవడం, జబ్బులు దరిచేయకుండా చూ సుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. మధ్యానికి, సిగరే టుకు దూరంగా ఉండటం, ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవ డం, నిత్యం కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించ డం, బరువు తగ్గడం, రక్త పోటు అదుపులో ఉంచుకో వడం, కొల స్ట్రాల్ పెరగకుండా చూసుకోవడం, రక్తంలోగ్లూకోజును తగ్గిం చుకో వడం లాంటి విషయాల్లో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు కార్యక్రమాని కి ముఖ్యఅ తిథిగా హాజరైన పులిమామిడి రాజును ఘనంగా సత్కరించారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు

జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

జహీరాబాద్ పట్టణంలో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ చంద్రశేకర్ ప్రారంభించారు. పట్టణంలోని శాంతినగర్ నెం బర్ 5 పాఠశాల ఆవరణలో కిమ్స్, గ్లోబల్ ఐ ఆసుపత్రులచే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానిని పట్టణంతో పాటు పరిస ర గ్రామాల నుంచి చేరుకున్న 1150 మందిని జనరల్ వైద్యులు, కార్డియాలజీ, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, కంఇ వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను, సలహాలను అందచేశారు. కార్యక్ర మంలో డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దత్త భక్తులకు ఘనంగా స్వాగతం

జహీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: హైద్రాబాద్ నుంచి మహారాష్ట్రకు బయలు దేరిన శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు జహీరా బాద్‌లో జాతీయ రైతు నేత, బిజెపి నాయకులు, సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ తన బృంధం సభ్యులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ శివారులోని పస్తాపూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాద యాత్రీకులకు ఢిల్లీ వసంత్ బృంధం పాదపూజ చేసి మంగళ హారతి అందించి ప్రసాద వితరణ చేశారు.ఢిల్లీ వసంత్‌తో పాటు అశో క్ పాటిల్, మాధవరెడ్డి, విశ్వనాథ్ యాదవ్, జ్యోతి పండా ల్, సుధీర్ బండారి, శివ భక్తులు శేఖర్ పాల్గొన్నారు.

ఐసిఐసి ప్రుడెన్షియల్ లైఫ్ కొత్త యాన్యుటీ ప్లాన్

బెనిఫిట్ ఎన్హాన్సర్తో ఐసిఐసి ప్రూగ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీని ఐసిఐసి ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించింది. ఇది పరి శ్రమలో మొట్టమొదటి యాన్యుటీ ప్లాన్ ఇది కొనుగోలు చేసిన తేదీ నుంచి ఎప్పుడైనా ప్రీమియంలో 100శాతం వాపసును అందిస్తుంది, యాన్యుటీ ప్రొడక్ట్ కస్టమర్లకు జీవితానికి హామీ ఇవ్వబడిన ఆదా యాన్ని అందిస్తుంది.

క్రీడలతో శారీరక మానసిక ఉత్సాహం

క్రీడలతో పాటు చదువులోనూ ముందుండాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉత్సాహం లభిస్తుందని, విద్యార్థులు క్రీడలతో పాటు చదువు లోనూ ముందు ఉండాలని స్పోర్ట్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రధానంగ క్రమశిక్షణ కీలకమని ఆయన అన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. పోటీలు హోరాహోరీగ కొనసాగాయి. ఆ తరువాత ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ స్పోర్ట్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 200మంది విద్యార్థులు అండర్ 8,10,12 అండ్ 14బాల బాలికలు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైందని, క్రీడలకు మొదటి మెట్టు అని, ఉపాధ్యాయులు సూచనలతో క్రమశిక్షణతో పాటు క్రీడలు, చదువులోనూ రాణించాలన్నారు. విద్యార్థికి కావాలసిన శారీరక మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 10వ తేదీ నుంచి కొత్తగూడెంలో జరిగే 12వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో మేడ్చల్ జిల్లా నుంచి ప్రాతినిద్యం వహిస్తారని ఆయన అన్నారు.

హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు పాల్గొన్న విద్యార్థులు

పోటీల్లో పాల్గొనే విద్యార్థులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆయన సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సోలాపూర్ స్వాములు, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సమ్మయ్య లు విద్యార్థులకు సూచించారు. క్రీడల తరువాత విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ వైస్‌ప్ర సిడెంట్ ప్రభుదాస్, జాయింట్ సెక్రటరీ అశోక్, దయాల్, వీరశేఖర్, రవి, మణికంఠ, హర్షవర్ధన్‌రెడ్డి, సురేందర్, శ్యాంసుందర్, తల్లిదండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనలో ఇద్దరు మృతి

రైలు కింద పడి యువకుడు, రైలు నుంచి కింద పడి మహిళ

ఘట్‌కేసర్, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త: రైలు కింద పడి ఓ సాఫ్ట్‌వేర్ విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సమీపంలో రైలు పట్టాల మృతదేహం పడి ఉందని సమాచారం రావడం తో సికింద్రాబాద్ జిఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలు కల్గిన యువకుడు రైలు పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు వెళ్లగా మృతదేహం రెండు ముక్కలుగా తెగిపో యింది. మృతుని వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా వివరాలు సేకరించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా రెపల్లెకు వ్యక్తిగా గుర్తించారు. మృతుడు మోహిత్ కాగా హైదరాబాద్ కెపిహెచ్‌బిలోని హస్టల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ కోర్సు నేర్చుకుంటున్నా డని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సీ ఉందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుతున్నామని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

రైలు నుంచి కింద పడి..

ఘట్‌కేసర్, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి ఓగుర్తుతెలియని మహిళ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ సమీపంలోని అంకుశాపూర్ వద్ద రెండు రైలు ట్రాక్‌ల మధ్య మహిళ చనిపోయి ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దాదాపు 35 నుంచి 40 సంవత్సరాలు కల్గిన ఓ గుర్తుతెలియని మహిళ గుర్తుతెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెందనదని వారు తెలిపారు. మృతురాలు 5.2 అడుగుల ఎత్తు ఉంటుందని, చామనచాయ, గవదపైన, చాతిపైన కాలిన మరకులు ఉన్నాయని, ఎర్రటి చుడిదార్, తెల్లటి పూల పైజామ ధరించి ఉందని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, మృతురాలి వివరాలకు సికింద్రాబాద్ జిఆర్‌పీ పోలీసులను సంప్రదించాలని వారు సూచించారు.

తిరుపతిరెడ్డిని కలిసిన పీఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం కాంగ్రేస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి నివాసంలో మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం చైర్మన్ ఆదివారం జయకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట పీఎసీఎస్ చైర్మన్ పదవి కాంగ్రేస్‌పార్టీ హస్తగతం చేసుకోవ డంతో పార్టీ ఇంచార్జీని సీఎం సోదరుడు తిరుప తిరెడ్డిని కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములు గౌడ్, కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు అంజిల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి,రాంరెడ్డి,మల్లేష్ తదితర్లులు పాల్గొన్నారు.

తిరుపతిరెడ్డిని కలిసిన పీఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ

టోర్నమెంట్‌తో క్రీడా నైపుణ్యం వెలికితీత

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు టోర్నమెంట్‌లో ఎంతో దోహతపడుతాయని పలువురు నాయకులు అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈశ్వరచంద్ర ఫౌండేషన్ సౌజన్యంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే లాభాలను అదే విదంగా క్రికెట్ ఆట వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ యువతను ఉత్తేజపరిచారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనగా అందులో గెలుపొందిన జట్టుకు రూ 15 వేల బహుమతి, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ. 5 వేల బహుమతి అం దజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, మాజీ సర్పంచ్ రేణుక భగవాన్ దాస్, నాయకులు మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ కస్తూర్బాలో వాయిస్ 4 గర్ల్

పాఠశాల స్పెషలాఫీసర్ రూబీనా పర్వీన్

న్యాల్‌కల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హర్ వాయిస్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రూబీనా పర్వీ న్ మాట్లాడుతూ షెడ్యూడల్డ్ తెగల పిల్లలకు నాణ్య మైన విద్య ను అందించడానికి ఎన్‌జిఓ వాయిస్ 4 గర్స్‌ను స్థాపించారని, పాఠశా లలో 10 రోజుల పాటు హర్ వాయిస్ క్యాంపులు నిర్వ హిస్తున్నామన్నారు. శిబిరం లో బాలికలు యుక్త వయసు, రుతు క్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, హింస గుర్తించి తెలుసు కుంటారన్నారు. సంస్కృతి, సమాజం నిర్దేశించినట్లుగా బంలం, అందం, లింగం యొక్క ప్రమాణాలను ఆత్మపరిశీలన చేసుకో వడానికి ప్రోత్సా హిస్తారన్నారు. విద్యార్థినులకు సరైన జ్ఞానం, నైపుణ్యాలను అందించినప్పుడే అమ్మా యిలు తమ జీవితాలను, వారి చుట్టూ ఉన్న వ్యక్తులను మార్చగలగుతారన్నారు. కార్యక్ర మంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

పెద్ద చెల్మెడలో ముదిరాజ్ మహాసభ

మునిపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద చెల్మెడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలి ట్‌బ్యూరో సభ్యులు బానిసన నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ముదిరాజ్ మ హాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా బానిస నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌ల ప్రధాన వృత్తి చేపల పెంపకమని గుర్తు చేశారు. వానా కాలంలో చేప పిల్లలను చెరువులోకి వదలాల్సి ఉండగా కాలం పోయాక చేపపి ల్లలను వదిలితే అవి ఎలా ఎదుగుతాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి సబ్సిడీ వాహనాలు అందించలేదని విచారం వ్యక్తం చేశారు.

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగిన దృశ్యం

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల 30వ ఏట ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు. దీనిలో సుమారు 70మంది పూర్వ విద్యార్థులు పాల్గొని నాటి 30ఏళ్ల కిందటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను నాటి పూర్వ విద్యార్థులు ఘనంగ సన్మానించి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్‌రెడ్డి, బాపురెడ్డి, హన్మంత్‌రావు, మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఉమాదేవి, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రశాంతంగా ముగిసిన సిఓ ఈసెట్ 2024

సిఓ ఈసెట్ 2024 ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్

మొయినాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన సిఓ ఈసెట్ 2024 ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 4211 మంది విద్యార్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో దరఖాస్తు చేసుకోగా 4026 మంది (96 శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. ప్రధాన ఆచార్యులు, వివిధ అధ్యాపకుల సమిష్టి నిర్వహణతో కేటాయించబడిన అన్ని కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వ యాధికారి డాక్టర్ శారదా వెంకటేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంట లకు వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, కోకట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి వసతులను, పరీక్ష నిర్వహణ ఏర్పాట్లును పరిశీలించారు.

సర్పంచ్‌ని ఘనంగా సత్కరించిన సంకేపల్లి యువకులు

సంకేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్కేపల్లి ఇందిర లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించిన గ్రామ యువకులు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: సంకేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్కేపల్లి ఇందిర లక్ష్మణ్ తన ఐదేళ్ల పాలన విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా గ్రామ యువకులు తోకల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిర లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోకల శేఖర్, జంగ రాజు, తోకల పరమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రషర్లను మూసివేయాలి

-బ్లాస్టింగ్ బాధితుడిని ఆదుకోవాలి

-సిపిఎం జిల్ల కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

కంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామ శివారులోని గుట్టల్లో జిఐ ర్యాంక్ క్రషర్‌ను మూయించేయాలని, యాజమన్యాంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్ మూలంగా గాయపడిని ఎర్దనూర్ గ్రామానికి చెందిన రమావత్ భీముడును ఆదివారం సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ నిరుపేద రైతు రమావత్ భీముడిపై బ్లాస్టింగ్ రాళ్లు పడటంతో గాయాలకు గురయ్యాడని, రైతు భీముడు కుటుంబానికి క్రషర్ యజమాని 50లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలన్నారు. భీముడు కుటుంబా న్ని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి చేశారు. గ్రామ శివారులో క్రషింగ్ కొనసాగుతుంటంతో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకోలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. క్రషింగ్‌ను మూసివేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జయరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాసన, నాయకులు కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘట్‌కేసర్‌లో రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న నారాయణ, అరుణ్‌కుమార్ తదితరులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత జ్ఞానవంతులు కావాలని రజక సంఘం అధ్యక్షులు పొట్లచెరువు నారాయణ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 147వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ రజక సంఘం అధ్యక్షులు పొట్లచె రువు నారాయణతో పాటు సభ్యులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ యువకులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభి వృద్ధి చెందుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాల న్నారు. ఘట్‌కేసర్‌లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా పిబిఐ, రజకసంఘ సభ్యులతో అరుణ్‌కుమార్ భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయిం చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కట్కూరి నర్సింగ్‌రావు, నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్, పగిడి అంజయ్య, ఎం.యాదగిరి, ఎ.సుందర్, పొట్లచెరువు శరత్, ఎస్.బాబు, కె.మహిపాల్, బి.గణేశ్‌గౌడ్, ఎస్.కృష్ణం రాజు, ఈ.విష్ణు, జి.సచిన్, జె.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు జడ్పీచైర్మన్ ప్రారంభోత్సవాలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో సోమవా రం అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఓ వై.అరుణలు తెలిపారు. జిల్లా పరిషత్ నిధులతో పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరుగుతా యని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు మర్రిపల్లిగూడ, మాదారం, ఎదులాబాద్ గ్రామాల్లో ప్రారంభోత్సవాలు ఉంటాయని అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.

అన్నారం సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం

సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్థులు

కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త మండల పరిధిలోని అన్నారంలో పదవి కాలం ముగిసిన గ్రామ సర్పంచ్ టి.అనితపకీరప్పతో పాటు వార్డు సభ్యు లను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్థులు సర్పంచ్ అనిత,ఉపసర్పంచ్ ప్రహ్లా ద్‌రెడ్డిలతో పాటు వార్డు సభ్యులను శాలువా,పూలమాలలతో సన్మానిం చారు. ఈసందర్భంగా పలువురు గ్రామపెద్దలు మాట్లాడుతు గడిచిన 5 సంవత్సరాల్లో సర్పంచ్ అనిత అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

**శంకర్‌పల్లి, ఫిబ